ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 229 గురువారం 11 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## 500 ఏళ్ల తర్వాత జన్మస్థలంలో
# శ్రీరామనవమి ఉత్సవాలు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** అయోధ్యలో నిర్మితమైన రామమందిరంలో తొలిసారి శ్రీరామ నవమి ఉత్సవాలు జరగనున్నాయి. అయితే, సుమారు 500 సంవత్సరాల తర్వాత ఆయన జన్మస్థలమైన అయోధ్యలో ఈ ఏడాది రామనవమి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఏప్రిల్ 17న మధ్యాహ్నం 12 గంటలకు సూర్యకిరణాలు రామ్లల్లా నుదుటిపై 75 %వీవీ% వ్యాసార్థంలో వృత్తాకార తిలకంలా 4 నిమిషాల పాటు ప్రకాశించనున్నాయి.కాగా, జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు అయినారు. అంతే కాకుండా ఈ కార్యక్రమానికి దేశములోని సినీ, రాజకీయ ప్రముఖులే కాకుండా అంతర్జాతీయ ప్రముఖులు కూడా హాజరు అయిన విషయం తెలిసిందే. ఇక బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగినప్పటి నుంచి దేశ నలుమూలల నుంచి శ్రీరాముని ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు.

## సైకిల్ స్పీడ్‌కు.. గ్లాస్ జోరుకు..
# వైసిపి కొట్టుకుపోవడం ఖాయం..!

**ఆంధ్ర ప్రగతి/తణుకు, ఏప్రిల్ 10:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని టిడిపి చీఫ్ చంద్రబాబు అన్నారు.ఎన్డీయే కూటమి తరపున చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఈరోజు తణుకులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.చంద్రబాబు మాట్లాడుతూ... సుఖవంతమైన సినిమా జీవితాన్ని వదులకుని.. ప్రజల కోసం నిలబడిన నిజమైన హీరో పవన్ కల్యాణ్ అని అభినందించారు."నాకు అనుభవం ఉంది.. పవన్‌కు పవర్ ఉంది. అగ్నికి వాయువు తోడైనట్లు... ప్రజాగళానికి వారాహి తోడైంది. అహంకారాన్ని బూడిద చేస్తుంది. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి 3 పార్టీలు కలిశాయి. సైకిల్ స్పీడ్‌కు తిరుగులేదు.. గ్లాస్ జోరుకు ఎదురు లేదు. వచ్చే ఎన్నికల్లో వైకాపా కొట్టుకుపోవడం ఖాయం. వ్యక్తిగత దాడులు తట్టుకుని పవన్ నిలబడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని మొదట చెప్పిన వ్యక్తి ఆయనే. చీకటి పాలన అంతానికి ఓటు చీలకూడదని చెప్పారు. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ పారిపోతాడు. విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రాన్ని విధ్వంసం చేసి.. అప్పుల పాలు చేశారు. రాష్ట్రానికి కేంద్రం మద్దతు అవసరం. కేంద్ర మద్దతుతో శిథిల రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలుగుతాం. రైతును రాజుగా చేసే బాధ్యత నాది. రైతులకు గోనె సంచులు కూడా ఇవ్వలేని పౌరసరఫరాలశాఖ మంత్రి తణుకులో ఉన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపైనే మొదటి సంతకం చేస్తా.అధికారం అంటే దోపిడీ అని జగన్ అనుకున్నారు.. అందుకే ప్రజల ఆస్తులను దోచేశారు.



ప్రతిపక్షాలపై కేసులు, దాడులు. వాలంటీర్ల వ్యవస్థ ఉంటుంది.. మీ జీతం రూ.5వేల నుంచి 10వేలకు పెంచుతాం. రాజీనామా చేయొద్దు.. మీకు అండగా ఉంటాం. మిమ్మల్ని చెడగొట్టాలని జగన్ చూస్తున్నారు. అధికారంలోకి రాగానే ఉపాధి కల్పనపై శ్రద్ధపెడతాం. దొంగలు సృష్టించే నకిలీ వార్తలు నమ్మవద్దు. కూటమి తరఫున నిర్దిష్ట అజెండాతో ప్రజల ముందుకు వస్తున్నాం. కారుమూరు వంటి ముదురును నా జీవితంలో చూడలేదు. తణుకులో అభివృద్ధి చేయాలంటే కారుమూరుకు ట్యాక్స్ కట్టాలి. రూ.850 కోట్ల మేర టీడీఆర్ బాండ్ల స్కామ్ చేశారు. పేదల ఇళ్ల పేరిట స్థలాలు కొని ప్రభుత్వానికి అమ్మారు. ఇళ్ల స్థలాల పేరుతో రాష్ట్రంలో దాదాపు రూ.70వేల కోట్లు కొట్టేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

## జనసేన స్టార్ క్యాంపెయిన్లను
# నియమించిన పవన్ కళ్యాణ్



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:**ఎన్నికల వేళ జనసేన పార్టీ తరపున ప్రచారం చేసేందుకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్టార్ క్యాంపెయినర్లను నియమించారు. నాగబాబు, అంబటి రాయుడు (క్రికెటర్), జానీ (కొరియోగ్రాఫర్), సాగర్, పృథ్వీ, హైపర్ ఆది, గెటప్ శీను ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా ఉండనున్నారు.ఈ మేరకు జనసేన నుంచి అధికారికంగా ప్రకటన వెలువడింది.కాగా, తణుకు, నిడదవోలు నియోజకవర్గం ప్రజా గళంతో పాటు వారాహి విజయ భేరి బహిరంగ సభల్లో చంద్రబాబు నాయుడితో కలిసి పవన్ కల్యాణ్ ఇవాళ పాల్గొన్నారు. తణుకు టౌన్ నరేంద్ర సెంటర్లో ప్రజా గళం, నిడదవోలు గణేశ్ చౌక్ లో వారాహి విజయభేరి నిర్వహిస్తున్నారు.ఎన్నికల్లో టీడీపీతో కలిసి జనసేన పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఏపీలోని ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను దాదాపు ఖరారు చేశాయి. ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల కానుంది. నామినేషన్ దాఖలు కి చివరి తేదీ ఏప్రిల్ 25. ఓటింగ్ మే 13న జరగనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ 4 వెలువడతాయి.

## బాబుది బోగస్ రిపోర్ట్..
# జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్..: సీఎం జగన్



**ఆంధ్ర ప్రగతి/పిడుగురాళ్ల, ఏప్రిల్ 10:** జాబు రావాలంటే ఫ్యాన్? రావాలా... తుప్పు పట్టిన సైకిల్? రావాలా అని సీఎం జగన్? పిడుగురాళ్ల సభలో ప్రశ్నించారు. బాబుది బోగస్? రిపోర్టు... తనది ప్రోగ్రెస్? రిపోర్టు అని జగన్? అన్నారు.పిడుగురాళ్లలో సిద్ధం సభ కోటప్పకొండ తిరునాళ్ల మాదిరిగా ఉందని సీఎం జగన్ అన్నారు. జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయన్నారు. దుష్ట కూటమి నుంచి కాపాడేందుకు అందరూ సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు 58 నెలల సంక్షేమానికి అద్దం పడతాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించామన్నారు.ఈ ఎ న్నికలు జగన్‌కు.... చంద్రబాబు కు మధ్య జరిగే ఎన్నికలు కావని సీఎం జగన్? పిడుగురాళ్లసభలో అన్నారు. ప్రజలకు .. చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు గంగ.. ఆతరువాత చంద్రముఖి అని ఎద్దేవా చేశారు.జగన్‌కు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ కొనసాగుగాయి. కాని చంద్రబాబుకు ఓటేస్తే ఈ పథకాలన్నీ ఆగిపోతాయి. ఓటు మీదే మీభవిష్యత్తు ఆధారపడి ఉందని జగన్ అన్నారు.

వివరాలు 2లో

## డీపీ శివకుమార్‌ను
# కలిసిన వైఎస్ షర్మిల.!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** వైయస్ షర్మిల బుధవారం బెంగళూరు వెళ్లారు. ఇవ్వాళ కర్నాటక ఉప ముఖ్యమంత్రి, ఏపీసిసి చీఫ్ డీకే శివకుమార్ ను వైఎస్ షర్మిల కలిసారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఏపీ సి సి చీఫ్ వైయస్ షర్మిల.అనంతరం తాజా ఏపీ రాజకీయాలపై చర్చించారు. అనంతరం కడపకు వైఎస్ షర్మిల బయలు దేరారు.అంతకు ముందు జగన్ సర్కార్ పై ఏపీసీసీ ఛీఫ్ షర్మిల ట్వీట్ చేశారు. మీ ఇంటికి, మీ గ్రామానికి మేలు చేస్తేనే ఓటు వెయ్యండి అని అడిగేవాళ్లకు ఈ వార్త చూసైనా కనువిప్పు కలగాలి. ఆరోగ్యశ్రీని అట్టకెక్కించడంతో ఆసుపత్రిలో సరైన వైద్యం ఎలాగూ అందటంలేదన్నారు. కనీసం చనిపోయిన మృతదేహాన్ని కూడా ఇంటికి చేర్చుకోలేని దుస్థితిలో ప్రజలు ఉన్నారంటే సిగ్గుపడాలి. మేము అదిచేసాం ఇది చేసాం అని డబ్బాలు కొట్టుకోవటం కాదని వెల్లడించారు.ఓటు అనే ఆయుధంతో వీళ్లకు బుద్ధి చెప్పండని పేర్కొన్నారు.


## ముస్లిం రిజర్వేషన్లపై
# ఫేక్ న్యూస్‌ను నమ్మొద్దు.!

### -ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** సబ్ కా సాద్ సభ్ కా వికాస్ బిజెపి నినాదం అంటే సమాజం లోని అందరినీ కలుపుకొని అందరినీ అభివృద్ధి చేయడం. అది బిజెపి అభిమతం అని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.అలానే ఆమె మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ ల పై నేను మాట్లాడినట్లు గా ఫేక్ వార్త ను ట్రోల్ చేస్తున్నారు అని చెప్పారు.నేను మాట్లాడలేదని కేవలం మాట్లాడినట్లు క్రియేట్ చేసారని ఇటువంటి ఫేక్ న్యూస్ ను నమ్మవద్దని ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాను అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది.



## జవహార్ రెడ్డి పై వేటుకు రంగం సిద్ధం..!




## జయప్రద జీవితాన్ని చంద్రబాబు నాశనం చేశారు..
## పోసాని కృష్ణమురళి ఫైర్



# బాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్..: సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలన్నారు. చంద్రబాబు మూడు సార్లు అధికారంలోకి వచ్చి,... 14 ఏళ్లు సీఎంగా చేసిన హయాంలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. జాబు రావాలంటే... బాబు రావాలని భ్రమలు కల్పిస్తారంటూ.. గాడిదను గుర్రంలా నమ్మించే ప్రయత్నం చేస్తారన్నారు.వైసీపీ హయాంలో కేవలం సచివాలయాల్లోనే లక్షా 35 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావంటూ... వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వైసీపీ హయాంలో ఆస్పత్రుల రూపు రేఖలు మార్చామన్నారు. 58 నెలల్లో వైద్య రంగంలో 54 వేల పోస్టులను భర్తీ చేశామన్నారు. 80 శాతం ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే 2 లక్షల 35వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.చంద్రబాబుకు రైతులపై ప్రేమ ఉందా అని ప్రశ్నించారు, టీడీపీ హయాంలో రైతుకు చంద్రబాడు ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ప్రపంచంలో వ్యవసాయం దండగ అన్న చంద్రబబు సీఎంగా ఉన్న సమయంలో అన్నారని జగన్? అన్నారు. రైతు రుణ మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేసి... రైతులకు ఇన్? పుట్? సబ్సిడీ.. సున్నా వడ్డీ 2014 నుంచి 2019 వరకు ఇవ్వలేదన్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానని మోసం చేశారన్నారు,వైసీపీ హయాంలో ఇప్పటి వరకు రూ. 67,500 ప్రతి రైతుకు రైతు భరోసా ఇచ్చామన్నారు. రైతులకు పగటిపూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్? ను అందించామన్నారు. రైతులకు మ్యానిఫెస్టోలో చెప్పిన దానికంటే ఎక్కువే చేశామన్నారు. పంట నష్టం జరిగితే .. పరిహారాన్ని వెంటనే అందించామన్నారు. చంద్రబాబు ఎత్తేసిన సున్నా వడ్డీ రుణాన్ని అమలు చేశామన్నారు. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించామన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి.. విత్తనం వేసిన దగ్గరి నుంచి పంట కొనుగోలు వరకు రైతుకు అండగా ఉన్నామన్నారు. ఏ సీజన్? లో ఇన్? పుట్? సబ్సిడీని ఆ సీజన్? లో అందించాన్నారు. లంచాలు, వివక్షత, సంక్షేమ పథకాలు అందించి.. గ్రామాలను తీర్చిదిద్దామన్నారు. వైసీపీ ప్రభుత్వం దేశానికే చాటిచెప్పిందన్నారు.మొన్నటివరకు వాలంటీర్ల వ్యవస్థను తప్పుపట్టిన చంద్రబాబు ... ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10 వేలు ఇస్తామని ప్రకటించారని సీఎం జగన్? అన్నారు. ఇలాగైనా జగన్? పాలన బాగుందని చంద్రబాబు ఒప్పుకున్నారన్నారు. వాలంటీర్ల వ్యవస్థను చూస్తే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి... ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై విషం చిమ్మారు.. వాలంటీర్లను జగన్? కు అధికారిక పెగాసిస్? వ్యవస్థ అని పవన్? ట్వీట్? చేశారు.. వాలంటీర్లు మనుషులను అక్రమ రవాణా చేస్తున్నారని పవన్? అన్నారని సీఎం జగన్? పిడుగురాళ్ల సభలో అన్నారు. రంగులు మార్చడంలో చంద్రబాబు ఊసరవెల్లిని మించిపోయారు. చంద్రబాబు వస్తే వాలంటీర్లు పోయి.. జన్మభూమి కమిటీలు వస్తాయన్నారు. నిమ్మగడ్డ రమేష్? తో ఈసీకి ఫిర్యాదు చేయించి.. అవ్వా.. తాతలు ఇబ్బంది పడేలా చేశారన్నారు.2014లో ఈ మూడు పార్టీలే కూటమిగా ఏర్పడి.. రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికీ ఉద్యోగం.. నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు మోసం చేశారని సీఎం జగన్? అన్నారు. ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ. 25 వేలు ఇస్తామని ముఖ్యమైన హామీలంటూ ఇంటింటికి కరపత్రాలు పంపించారన్నారు. అర్హులైన వారందరికి 3 సెంట్లు ఇస్తామన్నారు.. కనీసం ఒక్క సెంటైనా ఇచ్చారా అని ప్రశ్నించారు.

# జవహార్ రెడ్డి పై వేటుకు రంగం సిద్ధం..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** ఎన్నికలు సమీపిస్తున్నాయి. అలాంటి వేళ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహార్ రెడ్డిపై వేటు వేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఆర్ పి సిసోడియా లేదా నీరబ్ కుమార్ ప్రసాద్‌ల్లో ఒకరిని ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. దీనిపై నేడు లేదా రేపు స్పష్టమైన ఆదేశాలు వెలువడే అవకాశం ఉందని ఈసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.అయితే జవహార్ రెడ్డి స్థానంలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులు నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్‌పి సిసోడియా, రజత్ భార్గవ్, శ్రీలక్ష్మి, అనంతరామ్‌లతో కూడిన జాబితాను ఈసీ పరిశీలనకు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా పంపినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో నీరబ్ కుమార్ ప్రసాద్ లేదా సిసోడియాలలో ఒకరికి తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉందని సమాచారం.అయితే ఎన్నికల వేళ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికే ఆరోపణలు అయితే వెల్లువెత్తాయి. అదీకాక ఎన్నికల సమయంలో పెన్షన్ పంపిణీ నుంచి వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో వారికి ప్రత్యామ్నాయంగా ఉద్యోగులను ఏర్పాటు చేసి.. వారి ద్వారా లబ్దిదారులకు పెన్షన్ పంపిణీకి ఈ సీఎస్ జవహర్ రెడ్డి చర్యలు చేపట్టలేదు. మరోవైపు సచివాలయాలకు వచ్చి లబ్దిదారులు పెన్షన్ తీసుకోవాలని వైసీపీ నేతలు క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. ఆ క్రమంలో పెన్షన్ కోసం వెళ్లిన పలువురు వృద్ధులు మృత్యువాత పడ్డారు. అదీకాక సీఎస్ సీఎస్ జవహర్ రెడ్డి.. ఈ జగన్ ప్రభుత్వానికి అత్యంత అనుకూలంగా పని చేస్తున్నారనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక సీఎస్ జవహర్ రెడ్డి వ్యవహార శైలిపై ఇప్పటికే ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు సైతం వెల్లువెత్తినట్లు తెలుస్తోంది. దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని ఆ పదవి నుంచి పక్కకు తొలగించేందుకు ఈసీ చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఆ క్రమంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల జాబితాను పంపాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనాకు ఈసీ ఆదేశాలు ఇవ్వడం .. ఆ వెంటనే అయిదుగురి పేర్లతో కూడిన జాబితా పంపడం.. వారిలో ఇద్దరితో ఓ జాబితా సిద్ధం చేసి.. అందులో ఒకరి పేరు నేడో రేపో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జయప్రద జీవితాన్ని చంద్రబాబు నాశనం చేశారు.. పోసాని కృష్ణమురళి ఫైర్



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** వాలంటీర్ల వ్యవస్థపై టీడీపీ అధినేత చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని ఏపీ ఎఫ్‌డీసీ చైర్మన్ పోసాని కృష్ణమురళి అన్నారు. అందుకే నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి వాలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్నారని మండిపడ్డారు. విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో పోసాని మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై విరుచుకుపడ్డారు.వాలంటీర్లపై చంద్రబాబుది మొసలి కన్నీరు అని పోసాని కృష్ణమురళి అన్నారు. మగవాళ్లు లేనప్పుడు వాలంటీర్లు ఇండ్ల తలుపులు కొట్టేవారని.. ఆడపిల్లలను ఇబ్బంది పెట్టేవారంటూ చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లు నీ కొడుకు నారా లోకేశ్‌లా తాగుబోతులు, తిరుగుబోతులు కాదని స్పష్టం చేశారు. వాలంటీర్లు ఒక మనవడిలా, అన్నలా, బిడ్డలా తోడుంటారు తప్ప.. నీ కొడుకులా ఓ పక్క పల్లెం.. మరో పక్క గొల్లెం మెయింటైన్ చేయరని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జయప్రద లాంటి పెద్ద హీరోయిన్‌ను రాజకీయాల్లోకి తీసుకొచ్చి ఆమె జీవితాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఎన్టీఆర్ ఇల్లాలిని బజారుకు ఈడ్చాడని అన్నారు. ఇదంతా చంద్రబాబు అండ్ కో హయాంలోనే జరిగిందని అన్నారు. వీళ్లందరికీ ఆడవాళ్లంటే చాలా చీఫ్ అని విమర్శించారు. ఇందుకు బాలకృష్ణ మాటలే నిదర్శనమని పేర్కొన్నారు. ఆడది కనిపిస్తే ముద్దు పెట్టాలి.. లేదంటే కడుపు చేయాలని బాలకృష్ణ గతంలో అన్నాడని గుర్తు చేశారు. చంద్రబాబు కొడుకు తాగుబోతు, తిరుగుబోతు అని మండిపడ్డారు. అలాంటి వారిని వైసీపీలో చూపించగలరా? అని ప్రశ్నించారు. ఈ దొంగ వెధవలను అస్సలు నమ్మవద్దని అన్నారు. వాళ్ల ఏడుపంతా జగన్‌ను దించేయాలని మాత్రమే అని అన్నారు. తాను కమ్మ కులస్తుడు కాబట్టి చంద్రబాబును తిట్టవద్దని కొందరు చెబుతున్నారని.. అవినీతిపరుడు, దొంగ కమ్మవాడైతే మద్దతివ్వాలా? అని ప్రశ్నించారు.జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పైనా పోసాని నిప్పులు చెరిగారు. అసలు అది ఒక పార్టీయేనా? అని ఎద్దేవా చేశారు. ఒక కూటమి అనుకునేలోపే వాళ్లకు ఇచ్చిన సీట్లలో పవన్ కళ్యాణ్ తన వాళ్లను నిలబెట్టుకోలేకపోయాడని విమర్శించారు. గేదెలు కాచుకునేవాడు కూడా పవన్ కళ్యాణ్ మాటలు నమ్మరని విమర్శించారు. రెండు లక్షల పుస్తకాలు చదివానని అంటావు.. ఏపీలో దేవతల్లాంటి వాలంటీర్ల ఆడపడుచుల్ని ఇలా మాట్లాడటం తగునా? అని ప్రశ్నించారు. ఇంత ఉన్మాదిగా పవన్ కళ్యాణ్ తయారయ్యాడంటే ఇక దేవుడే కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరిపైనా పోసాని కృష్ణమురళి సెటైర్లు వేశారు. చంద్రబాబు ఒక టైప్ అనుకుంటే.. దగ్గుబాటి పురంధేశ్వరి వంద టైపులు అని విమర్శించారు. ఆమెకు ఆరెస్సెస్ అంటే కూడా ఏంటో తెలియదని అన్నారు. సావర్కర్ అంటే గవాస్కర్ అనుకుంటుందని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ మీద సీజేఐకి లేఖ రాసిన పురంధేశ్వరి.. మోసాలు చేసిన సుజనా చౌదరి, సీఎం రమేశ్‌పై ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. వివిధ కేసుల్లో స్టేలపై బతుకుతున్న చంద్రబాబును జైల్లో పెట్టాలని ఎందుకు లేఖలు రాయడం లేదని మండిపడ్డారు.

## చంద్రబాబు పిట్టకథలు వినేందుకు ఎవరూ రెడీగా లేరు.. కొడాలి నాని ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** ఉగాది పర్వదినాన వాలంటీర్ల వ్యవస్థపై టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై గుడివాడ ఎమ్మెల్యే, వైసీపీ నేత స్పందించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయబోమని.. వాళ్ల వేతనాలను డబుల్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన వాగ్దానంపై కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు ఇచ్చేవాన్ని దొంగ వాగ్దానాలే అని మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థ ఉండదని స్పష్టం చేశారు. గుడివాడలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కొడాలి నాని మాట్లాడుతూ.. వాలంటీర్ల స్థానంలో జన్మభూమి కమిటీలు మళ్లీ వస్తాయని అన్నారు. అందులో టీడీపీ కార్యకర్తలనే నియమిస్తారని చెప్పారు. వాలంటీర్లను తొలగించం.. వాళ్ల జీతాలు పెంచుతామని చంద్రబాబు చెప్పే పిట్టకథలు వినడానికి ఎవరూ సిద్ధంగా లేరని విమర్శించారు. వాలంటీర్లపై గతంలో చంద్రబాబు విషం కక్కారని ఆరోపించారు. గతంలో వాలంటీర్లపై ఆయన చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి కాబట్టే వాలంటీర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేకనే.. ఢిల్లీ నేతల కాళ్లు పట్టుకుని మరి పొత్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతే చంద్రబాబుకు రాజకీయ సమాధే అని వ్యాఖ్యానించారు.



## కోతుల బెడద నుండి ప్రజలను కాపాడండి

### - సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్




**ఆంధ్ర ప్రగతి/డోన్ ఏప్రిల్ 10:** డోన్ పట్టణం లో కోతుల దాడులతో ప్రజలు అల్లాడిపోతు అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహారిస్తున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం ఆయన డోన్ పట్టణంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతు డోన్ పట్టణంలో కోతులు విచ్చలా విడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురువుతూ కోతులు కరుస్తున్నాయని అధికారులకు విన్నవించు కున్న అధికారులు స్పందించకపోవడం చాలా విడ్డురంగా ఉందన్నారు. అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్న వెంటనే కోతుల బెడద నుండి వెంటనే ప్రజలను కాపాడాలని లేని తరుణం లో అక్కడి ప్రజలతో సంబంధించిన కార్యాలమందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## వైసీపీ నుండి టీడీపిలోకి 40 కుటుంబాలు చేరికలు



**ఆంధ్ర ప్రగతి/ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10:** ఆళ్లగడ్డ టౌన్ కి చెందిన సోముల శ్రీనివాస రెడ్డి, సోముల రామకృష్ణ రెడ్డి మరియు వీరి అనుచర వర్గం 40 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన భూమా విఖ్యత్ రెడ్డి.టౌన్ నాయకులు ఎస్ వి ప్రసాద్ రెడ్డి, సోముల మోహన్ రెడ్డి, సోముల చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఒంగోలు వృషభరాజాల బల ప్రదర్శన



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం, ఏప్రిల్ 10:** తెలుగు సంవత్సరాది అయినా ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలోని శ్రీ సుబ్బరాయుడు దేవస్థానం నందు చైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒంగోలు వృషభ రాజాల బల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించిన వైసీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ సద్దల సూర్యనారాయణ రెడ్డి అతిథులుగా హాజరైన సద్దల శ్రీనివాసరెడ్డి, సద్దల చంద్రశేఖర్ రెడ్డి,మద్దూర్ మహీధర్ రెడ్డి, చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేసిన నంద్యాల ఎస్పీ

**ఆంధ్ర ప్రగతి/శ్రీశైలం :** ఎన్నికల సందర్భంగా తెలంగాణ నుంచి శ్రీశైలంలోకి వెళ్లే మార్గంలో లింగాల వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును నంద్యాల ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెక్‌పోస్టు వద్ద అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నగదు, బంగారం వెండి విలువైన వస్తువులు, మద్యం అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, శ్రీశైలం టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. ప్రసాదరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహానందిలో కన్నడ భక్తులకు ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ , మాస్కులు పంపిణీ చేసిన రెడ్ క్రాస్



**ఆంధ్ర ప్రగతి/మహానంది, ఏప్రిల్ 10:** ఉగాది పర్వదినం సందర్భంగా కర్ణాటక నుండి కాలినడకన శ్రీశైలం చేరుకున్న కన్నడ భక్తులు ఉగాది పండుగ సందర్భంగా దర్శనం అయిన తర్వాత మహానందికి రావడం అనేది ఆనవాయితీగా జరుగుతున్నది. ఈ సందర్భంగా మహానందికి వేలాదిగా తరలివచ్చిన కన్నడ భక్తులకు జిల్లా రెడ్ క్రాస్ ఆదేశాల మేరకు మహానంది రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, నాగరాజు, వెంకటేష్, మధు, రామచ్చేంద్రుడు, సుదర్శంచారి, బాలనరసయ్యా, బాషా, హుసని, మున్నా తదితరులు సేవలందించారు.

## కన్నడ భక్తులతో నిండిన మహానంది క్షేత్రం



**ఆంధ్ర ప్రగతి/మహానంది, ఏప్రిల్ 10**: మహానంది క్షేత్రం మంగళవారం రాత్రి నుండి కన్నడ భక్తులతో నిండిపోయింది. బుధవారం మధ్యాహ్నం వరకు కన్నడ భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలను తీసుకున్నారు. ఇందులో భాగంగానే వాహనాలు నిలిపే స్థలంలో త్రాగు నీరు మరియు ఆలయానికి వచ్చే దారి మధ్యలో దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ తదితర సౌక ర్యాలు కల్పించారు. క్షేత్రం ప్రవేశద్వారం నుండి ఎండ వేడిమి నుండి భక్తులకు రక్షణ కల్పించడానికి టెంట్లు మరియు పెండల్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి 50 రూపా యల టికెట్ విక్రయించిన ఉచిత దర్శన సౌకర్యం కల్పిం చడంతోపాటు బుధవారం ఉదయం 6:30 నుండి 10 గంటల వరకు ఉచిత దర్శన ఏర్పాట్లు ఆలయ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. మంగళవారం సాయంత్రం నుండి రద్దీని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా చంటి పిల్లలు ఉన్న మహిళలు వృద్దులు వికలాంగులకు ప్రత్యేకంగా వెళ్లేందుకు అనుమతి ంచారు. కన్నడ భక్తులకు క్షేత్రంలో ప్రవేశించిన సందర్భంలో ఉచితంగా బిస్కెట్లను కూడా పంపిణీ చేసి ఉచిత దర్శనం అనుమతించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేచి ఉండకుండా త్వరగా దర్శనం చేసుకుని తమ తమ స్వస్థ లాలకు వెళ్లేందుకు క్షేత్రంలోని ప్రధాన ఆలయంలో ఉన్న అన్ని ద్వారాలను తెరచి ఉంచి భక్తుల రద్దీని క్రమబద్ధీకరించారు.

## ఉగాది పండుగ సందర్భంగా... వృషభరాజుల పోటీలు.


**ఆంధ్ర ప్రగతి/గడివేముల, ఏప్రిల్ 10:** నంద్యాల జిల్లా పాణ్యం నియోజక వర్గం గడివేముల మండల పరిధిలోని పైబోగుల గ్రామంలో ఉగాది పర్వదిన సందర్భంగా రైతుల సేద్దపు ఎద్దుల బండ పోటీలు నిర్వహించారు.ఈ వృషభరాజుల పోటీలలో మొదటి బహుమతిని ఓందుట్ల గ్రామానికి చెందిన దోర్నాల నాగమద్దిలేటి వృషభాలు 7000/-,రెండవ బహుమతి కే.బొల్లవరం గ్రామానికి చెందిన ఆంజనేయ నాయక్ వృషభాలు 5,000/-,మూడో బహుమతి ఉండుట్ల గ్రామానికి చెందిన తలారి రామ గోవిందు వృషభలు 3,000/- విజయం సాధించగా విజయం సాధించిన వృషభరాజుల యజమానులకు బహుమతులను సర్పంచ్ గంజర్ల గంగాధర్ రెడ్డి మరియు పైబోగుల డాక్టర్ శివశంకర్ అందజేశారు. ఈకార్యక్రమంలో గంజర్ల గణేష్ రెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన వృషభరాజముల యజమానులు మరియు ఉందుట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# 12న ఈవీఎంల ర్యాండమైజేషన్

**-గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు సమావేశం**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,ఏప్రిల్ 10:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 12వ తేదీన ఈవీఎంల మొదటి దశ రాండమైజేషన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల మొదటి దశ రాండమైజేషన్ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిజెపి తరపున కశెట్టి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ రెడ్డి, వై వి రామిరెడ్డి, బిజెపి పార్టీ తరపున నాగ శివ సాయి, వైయస్సార్సీపి తరపున అనిల్ అమృత రాజు, సాయిరాం రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ తరపున పూల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 12వ తేదీన ఈవీఎం ల మొదటి దశ రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. అలాగే 13వ తేదీ అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల



సమక్షంలో ఈవీఎం ల మొదటి దశ రాండమైజేషన్ జరుగుతుందన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారుల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఈనెల 6వ తేదీ పూర్తి చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ఇంటింటి ప్రచారానికి సంబంధించి ఎలాంటి అనుమతులు అవసరం లేదన్నారు. కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తే నిబంధనల మేరకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని నామినేషన్ పత్రాలు వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు సంబంధించిన మూడు వాహనాలతో పాటు రిటర్నింగ్ అధికారి గదిలోకి 5 మందిని అనుమతి ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ యాక్టివిటీస్ ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకొస్తామన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న 50 ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామని కలెక్టర్ వివరించారు అలాగే పట్టణ ప్రాంతాలలో ఓటర్ల చైతన్యంపై కోటింగ్ కూడా హోర్డింగ్ లను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఓటర్ల జాబితాకు సంబంధించి ఫార్మ్ -6 దరఖాస్తులు, షిఫ్టింగ్ ఓటర్లకు సంబంధించిన దరఖాస్తులు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలను స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.

# బైరెడ్డి చొరవతో ఆళ్లగడ్డలో ఒక్కటైన ఇరిగెల, భూమా కుటుంబాలు

**ఆంధ్ర ప్రగతి/ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10:** ఆళ్లగడ్డ తాలూకాలో పెను సంచలనం సరిగ్గా 33 సంవత్సరాల క్రితం మహానటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు, మాజీ మంత్రివర్యులు గుండ్లకుంట శివారెడ్డి 1991 నందు భూమా నాగిరెడ్డి గెలుపు కోసం ఇరిగెల బోరెడ్డి కుమారులు ఇరిగెల రామ పుల్లారెడ్డి ఇరిగేలా బ్రదర్స్ వారిని ఎన్నికలలో విజయం కోసం కలుపగా అప్పట్లో భూమా నాగిరెడ్డి విజయం సాధించారు.బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రతేక చొరవతో భూమా, ఇరిగెల కుటుంబాలను ఒక్కటీ చేశారు.తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తులో భాగంగా ఎన్నికలలో విజయం కోసం ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రామ పుల్లారెడ్డి ఇరిగెల సోదరులను, భూమా వారసులైన ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, భూమా విఖ్యాత్ రెడ్డి , అఖిలప్రియ భర్త భార్గవ రామ్ నాయుడు లతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చర్చలు జరిపి చర్చలను విజయవంతం చేశారు. సరిగ్గా 33 సంవత్సరాలకు ఇరిగెల, భూమా కుటుంబాలు, కార్యకర్తలు , నాయకులు ఏకం కావడంతో ఆళ్లగడ్డలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపు, నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి కి మంచి మెజార్టీ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకుంటున్నారు. ఈ కుటుంబాలను కలపడంలో అప్పట్లో నందమూరి తారక రామారావు శివారెడ్డి తర్వాత ఆ ఘనత బైరెడ్డి



రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని చెప్పాకతప్పదు.


# స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మొరార్జీ దేశాయి వర్థంతి

**ఆంధ్ర ప్రగతి/డోన్, ఏప్రిల్ 10:** డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు మొరార్జీ దేశాయివర్ధంతి సందర్భంగా మరియు హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. 1)శ్రీ మొరార్జీ దేశాయ్ గుజరాత్ రాష్ట్రంలో బల్సార్ జిల్లా మగదేవా గ్రామంలో 29-02-1896



లో జన్మించారు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు మన మాజీ ప్రధాన మంత్రిగా పని చేసిన మహనీయులు. సివిల్ సర్వీస్ లో పనిచేసి 1930లో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో చేరి గాంధీజీ అనుచరుడుగా స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక సార్లు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మన భారత ప్రభుత్వంలో అనేక పదవులు అలంకరించి సేవలందించారు. మన భారత ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఈయన 1995 ఏప్రిల్ 10న స్వర్గస్తులైనారు. మన దేశం కోసం అహర్నిషలు కష్టపడి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫారక్‌ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 10:** రోడ్డు ప్రమాదంలో గాయపడి నంద్యాల లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ ని పరామర్శించిన ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ,విద్యార్థి, యువజన, సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు న్యాయవాది వంకిరి రామచంద్రుడు ,, మరియు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## టిటిడి తిరుపతి జేఈవోగా గౌతమి

**ఆంధ్ర ప్రగతి/తిరుపతి, ఏప్రిల్ 10:** తిరుమల తిరుపతి దేవస్థానం విద్య వైద్య విభాగం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఎం గౌతమ్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు చేసింది. గతంలో జేఈవో పనిచేసిన సదా భార్గవి స్థానంలో ఈమెకి రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. చిత్తూరు జిల్లా వాసి అయిన ఈమె 2014 ఐఏఎస్ బ్యాచ్. జాయింట్ కలెక్టర్ గా పలు జిల్లాలో పనిచేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా పనిచేశారు. ప్రస్తుతం ఎండోమెంట్ రెవెన్యూ భాగంలో కార్యదర్శిగా పనిచేస్తున్నారు. బదిలీ నిమిత్తం తిరుపతి జేఈఓ గా వస్తున్నారు.



# అందరికీ ఆదర్శం అయోధ్య శ్రీరాముడు

**ఆంధ్రప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 10:** మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి తాను సమాజంలో ఎలా నడుచుకోవాలో తాను ఆచరించి చూపిన ఆదర్శమూర్తి కాబట్టే సర్వమానవాళికి శ్రీరాముడు ఆరాధ్య దైవం అయ్యాడని ప్రముఖ వ్యాఖ్యాత సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, ఎస్.బి.ఐ.కాలనీలోని శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వారు శ్రీరామనవమి విశిష్టత గురించి ప్రవచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మానవీయ విలువలను కాపాడుకోవాలంటే శ్రీమద్రామాయణం తప్పకుండా చదువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు జి.రామకృష్ణా రెడ్డి, అధ్యక్షులు కాకర్ల రామిరెడ్డి, ఉపాధ్యక్షులు మారం వెంకట శేషయ్య, కాకర్ల గంగాధర చౌదరి, కార్యదర్శి మండ్ల వెంకట్రామి రెడ్డి, అర్చకులు ఇంద్రగంటి భార్గవ రామశర్మ, సహా కార్యదర్శులు మారం శ్రీనివాసులు, గాండ్ల శివదుర్గాప్రసాద్, కోశాధికారి శ్రీ సుబ్బన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 10:** సాధారణ ఎన్నికల సమాచారానికి సంబంధించి కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో పోల్ డే మానిటరింగ్, రిపోర్ట్స్ మానిటరింగ్, సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్, కాల్ సెంటర్, కంప్లైంట్స్ మానిటరింగ్, జిపిఎస్ మానిటరింగ్, వెబ్ కాస్టింగ్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, ఎంసీసి టీం లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రూ.3,06,69,170/- ల నగదు, రూ. 65,43, 455/- ల విలువైన 34,827 లీటర్లు, రూ.9,822/- ల విలువైన



2,186 గ్రాముల మాదకద్రవ్యాలు, రూ.38,45,960/- విలువైన 3,027 గ్రాముల ఆభరణాలు, రూ.8,51,406/-ల విలువైన ఇతర వస్తువులను వెరసి మొత్తం రూ. 4,19,19,813/- లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై మొత్తం 129 ఫిర్యాదులు అందగా 48 ఫిర్యాదులకు పరిష్కరించామని 81 ఫిర్యాదులను సరైన పత్రాలు లేనందున తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారాలకు సంబంధించి అనుమతుల కోసం 681 దరఖాస్తులు రాగా 533 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని, 57 దరఖాస్తులు ప్రోగ్రెస్ లో వున్నాయని మిగిలినవి తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిన 23 మంది వాలంటీర్లను విధుల నుండి తొలగించామన్నారు. రాజకీయ పార్టీ అనుచరులకు సంబంధించి టిడిపికి చెందిన 11 మందిని, వైఆర్సీపీకి చెందిన 15 మందిని ఇతరులకు చెందిన 8 మందిని మొత్తం 34 మంది అనుచరులపై కేసులు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

---

# వైసీపీకి మరో షాక్.. టీడీపీలోకి ఎమ్మెల్సీ ఇక్బాల్..!


**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 10:** ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ.. అధికార పార్టీకి చెందిన నేతలు ఎవరు, ఎప్పుడు జంప్ అవుతారో తెలియని పరిస్థితి నెలకొంది.ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సింగనమలకు చెందిన కీలక నేతలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇప్పుడు హిందూపురం వంతైంది.వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ ఐపీఎస్ అధికారి ఇక్బాల్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. ఇక్బాల్ టీడీపీలోకి వెళ్లడం వెనుక కారణాలు చాలానే ఉన్నాయి. ఈసారి హిందూపురం నుంచి పోటీ చేయాలని భావించారాయన. వైసీపీలో గ్రూపులు రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. నాలుగైదు వర్గాలు ఏర్పడ్డాయి. ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహించుకోవడంతో వైసీపీ హైకమాండ్‌కి పెద్ద తలనొప్పిగా మారింది.ఇక్బాల్ హిందుపూర్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సమయంలో చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య జరిగింది. ఆ తర్వాత నవీన్ నిశ్చల్ కూడా



ఎమ్మెల్యే సీటు కోసం పోటీపడ్డారు. ఈ క్రమంలో సీటు ఎవరికి కేటాయించాలన్న దానిపై వైసీపీ తర్జనభర్జన పడింది. చివరకు వైసీపీలో ద్వితీయశ్రేణి నేతగా ఉన్న వేణుగోపాల్‌రెడ్డి భార్య దీపికను ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించింది. ఆమె కురుబ సామాజికవర్గం కాగా, భర్త రెడ్డి కమ్యూనిటీకి చెందినవారు. దీంతో ఇరువర్గాలకు ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.వైసీపీలో జరుగుతున్న పరిణామాలను గమనించిన అక్కడి నేతలు వలస పోతున్నారు. ఈ క్రమంలో ఇక్బాల్ టీడీపీ గూటికి చేరుకున్నారు. ఒక్కసారి నియోజకవర్గం హిస్టరీలోకి వెళ్తే.. టీడీపీ ఆవిర్భావం మొదలు మొన్నటివరకు వరుసగా సైకిల్ పార్టీ గెలుస్తూ వచ్చింది. మరో పార్టీకి అక్కడ ఛాన్స్ ఇవ్వలేదు ఓటర్లు. ఎన్టీఆర్ మూడుసార్లు గెలుపొందగా, బాలకృష్ణ రెండుసార్లు విజయం సాధించారు. ఈసారి గెలిచి ఎన్టీఆర్ రికార్డు సమం చేయాలని భావిస్తున్నారు బాలయ్య.2019 ఎన్నికల్లో వైసీపీ తరపున హిందూపురం అభ్యర్థిగా ఇక్బాల్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. అయినా గ్రూపు రాజకీయాలు ఆయన్ని చాలా ఇబ్బందిపెట్టాయి. ఈ క్రమంలో వైసీపీ రాజీనామా చేశారు. ఎన్నికల వేళ ఇక్బాల్.. టీడీపీలోకి రావడంతో బాలకృష్ణ విజయం సునాయాశమవుతుందని తెలుగు తమ్ముళ్లు అంచనా వేస్తున్నారు.

---

# కర్నూల్ టిడిపిలో కుదుపు.. పార్టీ మారేందుకు పలువురు నాయకులు సిద్ధం..!



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు, ఏప్రిల్ 10:** ఎన్నికల సమయంలో.. నేతలు పార్టీలు మారడం సర్వసాధారణమైన విషయమే.. ఒక పార్టీలో సీటు దక్కలేదని.. మరో పార్టీ గూటికి చేరడం.. ప్రతీ ఎన్నికల్లో చూస్తూనే ఉంటాం..అయితే, ఈ సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి భారీ గండి పడుతుందనే ప్రచారం సాగుతోంది.. జనసేన, బీజేపీలతో పొత్తుతో ఎన్నికలకు వెళ్తోంది తెలుగుదేశం పార్టీ.. పొత్తుల్లో భాగంగా కొందరు నేతలకు సీట్లు దక్కకపోతే.. మరికొన్ని స్థానాల్లో సీటు ఆశించినవారికి భంగపాటు తప్పలేదు. వాళ్లను




కాదని మరో నేతకు సీటు కేటాయించడం కూడా ఆ పార్టీలో కుంపటి రాజేసింది.. అయితే, కర్నూలు జిల్లాలో టీడీపీకి భారీ గండి పడే అవకాశం ఉందంటున్నారు.. పార్టీలో కీలక నేతలుగా ఉన్న వ్యక్తులు ఇప్పుడు పక్కచూపులు చూస్తున్నారట.టీడీపీకి గుడ్ బై చెప్పే యోచనలో పలువురు కీలక నేతలు ఉన్నారనే ప్రచారం రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.. ఈ నెల 12వ తేదీన పలువురు టీడీపీ నేతలు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరతారని తెలుస్తోంది.. ఇప్పటికే వైసీపీతో టచ్ లోకి వెళ్లిపోయారట కొందరు నేతలు.. వారి దారిలోనే మరికొందరు నేతలు కూడా పార్టీని వీడే యోచనలో ఉన్నారట.. 12వ తేదీన సీఎం జగన్ సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ మసాలా పద్మజ, ఆలూరు మాజీ టీడీపీ ఇంఛార్జ్ వైకుంఠం మల్లికార్జున, ఇద్దరు మాజీ జెడ్పీటీసీలు వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారట.. ఇక, రామసుబ్బారెడ్డి తో ఇప్పటికే చర్చలు జరిపారట మాజీ మంత్రి కేఈ ప్రభాకర్.. కానీ, కేఈ ప్రభాకర్ టీడీపీ వీడకుండా కేఈ కృష్ణమూర్తి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తురని తెలుస్తోంది.. మరోవైపు మంత్రాలయం టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు తిక్కారెడ్డి.. పార్టీ అధినేత చంద్రబాబుతో చర్చలతో సంతృప్తి పడలేదు.. మంత్రాలయం అసెంబ్లీ టికెట్ పై ఇప్పటికీ పట్టు వీడడం లేదు తిక్కారెడ్డి.. ఈ నేపథ్యంలో.. తిక్కారెడ్డి కూడా తన రాజకీయ భవిష్యత్‌పై ఓ నిర్ణయానికి వస్తారనే ప్రచారం సాగుతోంది. మరి ఈ వలసలకు టీడీపీ చెక్ పెడుతుందా? లేదంటా కర్నూలు జిల్లాలో టీడీపీలో భారీ కుదుపు తప్పదా? అనేది ఆసక్తికరంగా మారింది.

---

# జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన పోతిన మహేష్.!

**ఆంధ్ర ప్రగతి/తాడేపల్లి, ఏప్రిల్ 10:** ఇటీవలే జనసేనకు రాజీనామా చేసిన పోతిన మహేష్ ఈ ఉదయం జనసేనలో చేరారు. గుంటూరు పర్యటనలో ఉన్న జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు.ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీల నేతలు అటు వాటు ఇటు ఇటు వారు అటు వెళ్తున్నారు.టికెట్ రాలేదని ఒకరు....ప్రాధాన్యత ఇవ్వలేదని మరికొందరు కండువాలు మార్చేస్తున్నారు. ఇన్నాళ్లు పడి కష్టానికి శ్రమ దక్కలేదని అప్పటి వరకు పని చేసినపార్టీకి శాపనార్థాలు పెట్టి మారీ వేరే పార్టీలోకి జంప్ చేస్తున్నారు. ఈ కోవలోని వ్యక్తి పోతిన మహేష్.జనసేన తరఫున ఎప్పటి నుంచో పని చేస్తున్న పోతిన మహేష్ విజయవాడ పశ్చిమ టికెట్ను ఆశించారు. అక్కడ టికెట్ వస్తుందని గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు. అయితే పొత్తుల్లో భాగంగా ఆ టికెట్ను బీజేపీకి వెళ్లింది. ప్రస్తుతం అక్కడ బీజేపీ మాజీ ఎంపీ సుజనాచౌదరి కూటమి తరఫున పోటీ చేస్తున్నారు.విజయవాడ పశ్చిమ టికెట్ తనను కాదని బీజేపీకి ఇవ్వడంపై పోతిన మహేష్ ఫైర్ అయ్యారు.



తన లాంటి బీసీ నేతలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్పై తీవ్ర విమర్శలు చేస్తూ సోమవారం జనసేనకు రాజీనామా చేశారు.

---

## కర్నూలు జిల్లాలో గన్ కలకలం



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు, ఏప్రిల్ 10:** సార్వత్రిక ఎన్నికల వేళ కర్నూలు జిల్లా, పెద్ద కడుబూరు మండలంలో గన్ కలకలం రేగింది. పెద్ద తుంబలం గ్రామానికి చెందిన పెద్ద ఉరుకుందు, మరో వర్గానికి హులికన్వి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 29లో 4.77 ఎకరాల భూ వివాదం ఉంది. ఆక్రమణదారులు, ఓ రిటైర్డ్ పోలీసు అధికారి, మరికొందరు పొలం దగ్గరకు వచ్చి పంచాయతీ చేసుకోవాలని గన్‌తో బెదిరించారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే పోలీసులు కేవలం ఆక్రమణదారులపైనే కేసు నమోదు చేశారని, తమను బెదిరించిన రిటైర్డ్ పోలీస్ అధికారి, ఆయనతోపాటు గన్ పట్టుకొని వచ్చిన వ్యక్తిపైన పోలీసులు కేసు నమోదు చేయలేదని బాధితులు ఆరోపించారు. కాగా ఎన్నికల నేపథ్యంలో గన్ లైసెన్స్ ఉన్న వారు తుపాకీని స్థానిక పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలి... అయితే రిటైర్డ్ పోలీస్ అధికారితో పాటు వచ్చిన వ్యక్తి తీసుకొచ్చిన గన్‌కు లైసెన్స్ ఉందా?... లేదా అని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు విచారణ జురుపుతున్నారు.

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం సాధించిన షేక్ అర్షు అంజు




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 10:** నంద్యాల పట్టణం దేవనగర్ కు చెందిన షేక్ దస్తగిరి, షేక్ రజియా బీ దంపతుల కుమార్తె షేక్ అర్షు అంజు అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ లో స్వర్ణ పథకం సాధించి తన సత్తాను చాటుకున్నది. ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు నేపాల్ లో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ 57 కేజీ విభాగంలో నిర్వహించిన పోటీలో బంగారు పథకాన్ని సాధించి అంతర్జా తీయ స్థాయిలో నంద్యాల జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చింది. నంద్యాల పట్టణంలోని మహికిషోర్ ఫౌండేషన్ వారు అభినందించి, ఘనంగా సన్మానించారు. కోచ్ సోమవ రపు అఖిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. షేక్ అర్షు అంజు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధిస్తూ తన యొక్క ఉత్తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి అంచల ంచలుగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయికి చేరుకొని స్వర్ణ పథకం సాధించింది. క్రీడాభిమానులు, పట్టణ ప్రముఖులు షేక్ అర్షు అంజును ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పాల్గొని భారత దేశానికి పథకాలు సాధించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. మహికిషోర్ ఫౌండేషన్ ఛైర్మన్ మహేశ్వరి, వైష్ణవ్, వైభవ్, కుమారి, సునీత, గీత, పింకీ, అఖిల్,రజియా, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ నుంచి నంద్యాలలో బలోపేతానికి కృషి చేస్తానన్న నంద్యాల అసెంబ్లీ బిసివై పార్టీ అభ్యర్థి చింతలపల్లె

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 10:** బీసీవై పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి చింతపల్లి సుధాకర్ మాట్లాడుతూ.. బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడే రామ చంద్ర యాదవ్ తనపై నమ్మకంతో నంద్యాల అసెంబ్లీ టికెట్ యివ్వడం జరిగిందని, రాష్ట్రంలో టిడిపి, వైసిపి పార్టీలను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, రాష్ట్రంలోని 175 అసెంబ్లీలు, 25 పార్లమెంటు స్థానాల్లోనూ బీసీవై పార్టీ పోటీలో వుంటుందని చింతలపల్లె తెలిపారు. చంద్రబాబు బీసీ లకు చేసిందేమీ లేదని, ఆయన సామాజిక వర్గాన్ని, తన్ను తాను కాపాడుకోవడానికే పరిమితమ య్యారని, రాష్ట్రంలో బీసీవై పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అడుగులు రామ చంద్ర యాదవ్ వేయనున్నారని అన్నారు. ఆదివారం నుంచి ప్రచారం ఉద్రతం చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తిస్తూ ముందుకు వెళుతామని,ఎవరి బెదిరింపులకు భయపడేవ్యక్తిని కాదని, నా వెంట తిరిగే కార్యకర్తలకు అన్ని విధాలా ఆదుకుంటానని చింతలపల్లె తెలిపారు.

